# వరద బాధితులకు పొంగులేటి ట్రస్ట్ సాయం



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శుక్రవారం 06 సెప్టెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఎంపీ బండి పార్ధసారధి రెడ్డి భారీ విరాళం

- తెలంగాణ, ఏపీకి రెండు కోట్లు అందజేత
- ఖమ్మం కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్‌కు రూ కోటి చెక్కు అందించిన పార్థసారథిరెడ్డి
- ఆయా ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు ...కావాల్సిన
- మందులు డాక్టర్ల బృందం ..రెండు అంబులెన్స్‌లు

వనం నాగయ్య, కెరటం న్యూస్

హెటిరో సంస్థల, సింధు హాస్పిటల్స్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధి రెడ్డి ఇటీవల భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన ప్రజలకు చేయిత నిచ్చేందుకు ముందుకు వచ్చారు.. ప్రధానంగా తన స్వంత జిల్లా ఖమ్మం నగరం పాలేరు నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలూ కాలనీలు మొత్తం నీటమునగటంపై ఆయన చలించిపోయారు ... తాను కూడా ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ కాలేజీలో చదువుకున్నానని తన చిన్నపటి నుంచి ఎప్పుడు ఎలాంటి వరదలు అపార నష్టం ఇక్కడ జరగలేదని మీడియా ప్రతినిధులతో అన్నారు... తన విరాళం నేరుగా సీఎం కు ఇవ్వవచ్చు కానీ జిల్లా వాసిగా ఈ డబ్బును జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా ఖమ్మం ,పాలేరు నియోజకవరాగాల్లో ఇబ్బందులు





# రైతులకు అండగా ఉంటాం ఆదుకుంటాం

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- చిలుకూరు లో వరదలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన తుమ్మల

5 లో



# ప్రజల కన్నీళ్లు తుడిచేది బీఆర్ఎస్ పార్టీ...





- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఆపదలో ఉన్న వారికి చేయూత అందించేందుకు బీఆర్ఎస్ ఎల్లవేళలా ముందుంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. మున్నేరు ఉగ్రరూపం దాల్చడంతో ఖమ్మంలో కనీవినీ ఎరుగని రీతిలో వరద ముంచెత్తి ఘోర విపత్తు సంభవించిందన్నారు. ఇండ్లు దెబ్బతిని సర్వస్వం కోల్పోయి అష్టకష్టాలు పడుతున్న వారిని మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి,

# మున్నేరు వరద బాధితులకు బిజెపి అండగా ఉంటుంది

- వరద బాధితులకు భోజనం దుస్తులు పంపిణీ చేశాం
- ఖమ్మం మున్నేరు వరదల శాయంపై కేంద్రంతో సంప్రదింపులు
- వరద ముంపు ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి
- విలేకరుల సమావేశంలో బిజెపి



పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

# ఎంపీ బండి పార్థసారధి రెడ్డి భారీ విరాళం

(మొదటిపేజీ తరువాయి..)

పడుతున్న ప్రజలు అందజేయాలనే ఉద్దేశంతోనే హైద్రాబాద్ నుంచి ఇక్కడ వచ్చానని అన్నారు ..గురువారం ఉదయం ఖమ్మం కలెక్టరేట్ కు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యతో కలిసి వచ్చిన పార్థసారధిరెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలసి కోటి రూపాయల చెక్కును అందించారు ...కలెక్టరేట్ ఆవరణలో హైద్రాబాద్ లోని సింధు హాస్పిటల్ ఆధ్వర్యంలో తన వెంట తీసుకోని వచ్చిన రెండు అంబులెన్స్ లను డాక్టర్ల బృందాన్ని ,సిబ్బందిని వరద భాదిత ప్రాంతాల్లో ఎన్ని రోజులు అవసరం ఉంటె అన్ని రోజులు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కు తెలిపారు .. కలెక్టర్ వైద్య సహాయం చేసే భాధ్యతలను జిల్లా వైద్యాధికారి కి అప్పగించారు ...రెండు సంవత్సరాల క్రితం వరదలు వచ్చినప్పుడు కూడా పార్థసారధి రెడ్డి కోటి రూపాయలు విరాళం అందజేయడంతోపాటు , కొత్తగూడెం జిల్లాలో సుమారు మూడు కోట్ల రూపాయల విలువైన సహాయం మందులు భాదితులకు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు ...

**కలెక్టర్ అభినందన**

వరదబాధితులకు కష్ట కాలంలో తాను ఉన్నానని హైద్రాబాద్ నుంచి స్వయంగా ఇక్కడకు వచ్చి కోటి రూపాయల చెక్కును అందించడంతోపాటు వైద్య బృందాన్ని రెండు అంబులెన్స్ లను సిబ్బందిని ఇక్కడ అప్పగించి కావాల్సినన్ని రోజులు వాడుకోమని చెప్పి అవసరమైన మందులు పంపిస్తానని తెలిపిన రాజ్యసభ సభ్యులు , హెటిరో సంస్థల , సింధు హాస్పిటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బండి పార్థసారధి రెడ్డికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందనలు తెలిపారు ...

**కోటి రూపాలు ఖమ్మంలో ఖర్చు పెట్టాలని తన విజ్ఞప్తి**

తన అందజేసిన కోటి రూపాయల విరాళం ఖమ్మం జిల్లాలోని విపత్తు ప్రాంతాలైన ఖమ్మం పాలేరు ప్రజలు ఖర్చు పెట్టాలని కోరుకుంటున్నానని అన్నారు ...తాను ఒక పారిశ్రామిక వేత్తగా , ఎంపీగా , ఉండటానికి తనకు చదువు చెప్పిన ఖమ్మం అంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు .తాను గుట్టల బజారులో రూమ్ ఉండి వండుకొని తిని చదువుకున్నానని అందువల్ల ఖమ్మంలో విపత్తు అంటే నా మనసు చెలించిందని అన్నారు ...వరద భాదిత ప్రాంతాల ప్రజలు త్వరగా ఆ విపత్తు నుంచి బయటపడాలంటే సహాయం అందించాలని అన్నారు ...

**ఏపీ కోటి సహాయం ...**

ఆంధ్రప్రదేశ్ లో కూడా కృష్ణనదికి వచ్చిన భారీ వరదలతో విజయవాడ మొత్తం నీట మునిగింది ...అక్కడ ప్రజలను ఆదుకునేందుకు కోటి రూపాయల విరాళం హెటిరో డ్రగ్స్ ద్వారా తమ డైరక్టర్లు సీఎం లేదా అధికారులకు అందజేస్తారని పార్థసారధిరెడ్డి తెలిపారు.

# ప్రజల కన్నీళ్లు తుడిచేది బీఆర్ఎస్ పార్టీ...

(మొదటిపేజీ తరువాయి..)

జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావులతో కలిసి తాను పరామర్శించి ఓదార్చడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.వరద బీభత్సాన్ని,బాధితుల కష్టాన్ని కళ్లారా చూసి చలించిన హరీష్ రావు వారికి తక్షణ సహాయార్థం సిద్దిపేట నుంచి నిత్యావసరాలతో కూడిన మూడు డీసీఎంలు పంపించారని తెలిపారు. ఈ వాహనాలకు గురువారం సాయంత్రం ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు విలేకరులతో మాట్లాడుతూ,ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు, ఇటువంటి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు తమ బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో ముందుంటాయని చెప్పారు. ఇందులో భాగంగా సోమ,మంగళ, బుధవారాలు బాధితులకు నిత్యావసర సరుకులు అందించామని పేర్కొన్నారు.హరీష్ రావు పంపిన నిత్యావసర సరుకులు, బ్రెడ్



ప్యాకెట్స్, దుప్పట్లు ఖమ్మం,పాలేరు నియోజకవర్గ పరిధిలోని వరద బాధితులకు పంపిణీ చేస్తామన్నారు. తమ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశానుసారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఒక నెల జీతాన్ని విరాళంగా అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాజ్యసభలో తన సహచర సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పార్థసారథి రెడ్డి వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు అందజేశారని తెలిపారు. హరీష్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రముఖులంతా వరద బాధితులను పరామర్శిస్తున్న సందర్భంగా దాడి చేసిన వారిపై కేసు పెట్టకుండా బీఆర్ఎస్ నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తీవ్ర విచారకరమని,దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విపత్తు నుంచి ప్రజలు త్వరితగతిన కోలుకోవాలని ఎంపీ వద్దిరాజు మనసారా ఆకాంక్షించారు. ఎంపీ రవిచంద్రతో కలిసి విలేకరుల సమావేశంలో పార్టీ ప్రముఖులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం,బమ్మెర రాంమూర్తి, తోట రామారావు,బెల్లం వేణు,తోట వీరభద్రం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జై జై తెలంగాణ", "జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్", "వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినదించారు.

# వరదబాధితులకు అండగా డా.కొప్పు ధనమూర్తి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం వరదబాధితులకు ప్రముఖ వైద్యులు డా.కొప్పు ధనమూర్తి అండగా నిలిచారు. మున్నేరు వరద బాధిత ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను కలుసుకుని వారికి తన వంతుగా నిత్యవసర సరుకులు, బియ్యం, వివిధ రకాల సరుకులతో పాటు, దుప్పట్లు దుస్తులు డా కొప్పు ధనమూర్తి అందజేశారు. ఈ



సందర్భంగా ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ కొప్పు ధన మూర్తి మాట్లాడుతూ... కష్టాల్లో ఉన్నవారికి చేతనైనంత వరకు సాయం చేద్దామని పిలుపునిచ్చారు. మానవతావాదులు, ప్రజలను ఆదుకోగలిగిన స్థాయి కలిగిన వారు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అందరం చేయి చేయి కలిపి వరద బాధితులకు అండగా నిలుద్దామని అన్నారు.

# మున్నేరు వరద బాధితులకు బిజెపి అండగా ఉంటుంది

**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి**

మున్నేరు వరద బాధితులకు భారతీయ జనతా పార్టీ తమ వంతు సహాయంగా ముంపు ప్రాంతాలలో భోజనం దుస్తులు పంపిణీ చేశామని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రావు అన్నారు. గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మున్నేరు ఉపద్రవం గత 100 సంవత్సరాలలో లేనంతగా వరదలు సంభవించాయని దీంతో ప్రాంత ప్రజలు నిరాశ్రయులయ్యారన్నారు. వరద బాధితులకు బిజెపి పార్టీ తరపున తోచినంత సహాయం చేశామని అన్నారు. వరదలు వచ్చిన కొద్ది సమయం లోనే బాధితులకు సహాయాన్ని అందించామని, రాజీవ్ గృహకల్ప , మోతి నగర్ బొక్కల గడ్డ వెంకటేశ్వర్ నగర్ , ప్రకాష్ నగర్ వంటి ప్రాంతాలలో కనీసం పునరావాస కేంద్రాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని అన్నారు. మున్నేరు వరద బాధితుల ప్రాంత ప్రజలకు ఎంతమందికి ప్రభుత్వం ఆసరాగా నిలిచిందో లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాలలో ఇలాగా ఉంటే గ్రామీణ ప్రాంతం తండాలను పట్టించుకోలేదని ఆరోపించారు. కరుణగిరి ప్రాంతంలో పెద్ద గుట్ట ఉండేదని అక్కడ రాజీవ్ గృహాలను నిర్మించడానికి గుట్టలను తొలగించారని, దీంతో అక్కడ నివసించే వారికి రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. మున్నేరు వరదలు గురించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఖమ్మం వస్తున్నారని వరదల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని పేర్కొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు వరదలు వచ్చిన వెంటనే రాజకీయాలకు అతీతంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఫోన్ చేసి వరద పరిస్థితి తెలుసుకున్నారని ,ప్రధాని మోడీ, హోంమంత్రులు సీ.ఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి రాష్ట్రాన్నీ అన్ని విధాలుగా సాయం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు .నేడు కేంద్ర నాయకులు జిల్లాలో పర్యటిస్తారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఖమ్మం చేరుకుంటారని ముంపు ప్రాంతాలలో పర్యటిస్తారని తెలిపారు బిజెపి రాష్ట్రానికి ఏమి చేయలేదని విమర్శ చేస్తున్నారని కేంద్రం రాష్ట్రానికి ముందుగానే 1300 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. బిజెపి నాయకులు కార్యకర్తలు సాయం చేసే గుణం ఉన్నవారని ముంపు ప్రాంతాల ప్రజలకు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ....పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్, సున్నా రవి, నెల్లూరి కోటేశ్వరరావు,చవ కిరణ్, రవి రాథోడ్, దుద్దుకురి కార్తీక్, పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎంపీ వద్దిరాజు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుండే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర అనారోగ్యానికి గురైన 20మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయమందించారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం నగరం,పరిసర మండలాలు,గ్రామాలకు చెందిన 20మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 5లక్షల 85వేల రూపాయలు మంజూరు చేయించారు.ఇందుకు సంబంధించిన చెక్కులను గురువారం సాయంత్రం ఖమ్మం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ వద్దిరాజు అందించారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న వారంతా ఎంపీ రవిచంద్రకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వరదబాధితులకు అండగా పీఓడబ్ల్యూ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని 34 డివిజన్ ప్రకాష్ నగర్ మున్నేరు వరద బాధితులకు గురువారం ప్రగశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ ప్రగతి శీల, యువజన పీవైఎల్ సంఘం ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివమణి మరియు పివైఎల్ జిల్లా నాయకులు గొడ్డేటి అశోక్ మాట్లాడుతూ ప్రకృతి విపరీత్యాల ఏర్పడ్డ వరదల వల్ల మున్నేరుపరివాక ప్రాంతా రంగనాయకుల గుట్ట ప్రకాష్ నగర్ బొక్కలగడ్డ మోతి నగర్ తదితర ప్రాంతంలో ప్రజలు సర్వస్వం కోల్పోవడం జరిగింది వారిని సత్వరమే ప్రభుత్వం ఆదుకోవాలని ఈరోజు ప్రగతిశీల యువజన సంఘం ప్రగశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగుతాయి జిల్లా సహాయ కార్యదర్శి శోభ అంజలి మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వరద బాధిత ఫోటో, వీడియో గ్రాఫర్ కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సాయం



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం నగరం చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మున్నేరు వరద ఖమ్మం చుట్టూ పక్కల కాలనీలకు రావడం వలన చాలా మంది నిరాశ్రయులు అయ్యారు. వారిలో ఖమ్మం ఫోటో గ్రాఫర్ కుటుంబాలు చాలా ఉన్నాయి.ఖమ్మం ఫోటోగ్రఫీ యూనియన్ నాయకులు వారిని పరామర్శించి వారిలో 26 మందిని తీవ్ర నష్టానికి గురి అయిన బాధితులుగా గుర్తించి వారికి తక్షణ సహాయం చేసారు. జిల్లా యూనియన్ ఫండ్, రాష్ట్ర యూనియన్ ఫండ్, ఖమ్మం ఫోటో గ్రాఫర్స్ విరాళాలు, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మండలాల, జిల్లా నుండి ఫోటోగ్రాఫర్స్ విరాళాలు, ఎల్ ఈ డీ ఓనర్స్ అసోసియేషన్స్ విరాళాలు,ఇతర దాతల నుండి సేకరించిన మొత్తం విరాళాలు సుమారు పది లక్షలు ఇవ్వడం జరిగింది. ఇందులో తక్షణ సహాయం గా 26 మందికి ప్రతీ ఒక కుటుంబానికి 35,000/- రూపాయల నగదు,3000/- విలువ గల సరుకులు ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షులు నాగరాజు దేవర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం స్థానిక జూబ్లీక్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కార్యదర్శులు మారగని వెంకట్ గారు, కన్నె గుండ్ల అశోక్ జిల్లా కోశాధికారి ఆర్ కె బాబాయ్, ఖమ్మం పట్టణ అధ్యక్షులు కమఠం రఘు, సెక్రెటరీ ఖాజబాబా, కోశాధికారి నీరుడు తిరుపతి రావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుధాకర్. వైస్ ప్రెసిడెంట్ రంజిత్, రూరల్ మండలం అధ్యక్షులు మల్లెల వీరన్న, ఖమ్మం టౌన్ కమిటీ సభ్యులు పవన్, అఖిల్, మీరా, ఖమ్మం టౌన్ మాజీ అధ్యక్షులు బండారు శేషగిరి, ఎల్ ఈడీ ఓనర్స్ గణేష్, సైదులు, రూరల్ గౌస్ .రవి .సంగయ్య తల్లాడ అధ్యక్షులు చెర్రీ ప్రసాద్ , రఘునాథ పాలెం బాలాజీ నాయక్. యసీన్ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ గురువా రెడ్డి గారు, ఒమేగా శ్రీకాంత్, గౌస్ గారు, సినిమాటిక్ తిరు, కొండ నరేష్, ఇతర ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు. సహాయం పొందిన 26 కుటుంబాలు ఆపద కాలంలో వారిని ఆదుకున్నందుకు గాను ఫోటోగ్రాఫి యూనియన్ కూ, ప్రతీ ఫోటో గ్రాఫర్ కు, ఇతర దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# వరద బాధితులకు కావ్య హాస్పిటల్స్ చేయూత



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం మున్నేరు వరద బాధితులకు ఖమ్మంలోని కావ్య హాస్పిటల్స్ తమ వంతుగా వరద బాధితులకు అండగా నిలుస్తోంది. ఇప్పటికే రెండు రోజులు పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో మందులు అన్నదానం చేస్తూ సేవా కార్యక్రమాల్లో నిలిచిన కావ్య హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కావ్య యలమూడి ఆధ్వర్యంలో గురువారం పలువురు వరద బాధితులకు పట్టు దుస్తులు అందజేశారు. కావ్య హాస్పిటల్స్ ఖమ్మం మరియు ఐఎంఏ ఖమ్మం సౌజన్యంతో వాలియతాండ వరద బాధితులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. సందర్భంగా కావ్య హాస్పిటల్స్ ఎండి డా.కావ్యచంద్ యలమూడి వరద బాధితులకు గురువారం నుండి ఒక నెలపాటు డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు 20 రూపాయలు మాత్రమే తీసుకోనబడుతోంది అని తెలిపారు.మరవతవాదులు ఎదుటివారికి సాయం చేయాలన్న తపన ఉన్నవారు వరద బాధితులకు అండగా నిలిచేందుకు కదలి రావాలని డాక్టర్ కావ్య పిలుపునిచ్చారు. వలియతాండ లో ప్రతి కుటుంబానికి దుప్పట్లు మరియు ఉచిత మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కావ్య హాస్పిటల్స్ ఖమ్మం చైర్మన్ రవీందర్ యలమూడి, అమెరికన్ బయోకేర్ మేనేజర్ ప్రసాద్, డా.రమణ మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

# క్రాంతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సర్వేపల్లి జయంతి





**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపక వృత్తితో ప్రారంభించి దేశంలో అత్యున్నత పదవులు అయినా ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా దేశానికి అనేక సేవలందించారని ఆయన సేవలు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వటం జరిగిందని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి జీవిత విశేషాలు అనుసరిస్తూ సమాజ నిర్మాణం కోసం నిరంతరం విద్యార్థులు శ్రమించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగారావు, అధ్యాపకులు వేణు, మజీద్, నరేంద్ర,చైతన్య, నాగలక్ష్మి రాము, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యా సంస్థల కరస్పాండెంట్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.

# వరద బాధితులకు పొంగులేటి ట్రస్ట్ సాయం

- పంపిణీ సిద్ధమవుతున్న నిత్యావసరాలు, వస్త్రాలు
- శుక్రవారం నుంచి బాధితులకు అందజేత
- ఇప్పటికే గత నాలుగు రోజులుగా ట్రస్ట్ తరుపున ఆహారపానీయాల పంపిణీ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** పాలేరు నియోజకవర్గ ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు తన వంతు సాయం కూడా అందించాలనే సద్దుదేశ్యంతో తన తల్లిదండ్రుల పేరిట నెలకొల్పిన పొంగులేటి స్వరాజ్యం- రాఘవ రెడ్డి ట్రస్ట్ తరుపున సాయం చేయాలని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్ణయించారు. ఇప్పటికే పాలేరు నియోజకవర్గంలో ముంపు బాధితుల కు గత నాలుగు రోజులుగా ఆహార పానీయా లను ఉదయం, సాయంత్రం పంపిణీ చేస్తున్నారు. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి బాధిత కుంటుబాలకు బియ్యం, పప్పు, నూనె, కారం, చింతపండు, ఉల్లిగడ్డలు ఇలా పది రోజులకు సరిపడా నిత్యావసరాలతో పాటు మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు, టీ షర్ట్ లతో పాటు కండువాలు, బెడ్ షీట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ముంపుకు గురైన అన్ని కుటుంబాలకు ఈ సాయం అందేలా ప్రణాళిక రూపొందించారు. మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో పాటు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి వీటిని పంపిణీ చేయనున్నారు.

# మేమున్నామనీ, మీకేం కాదనీ వరదబాధితులకు అండగా అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ ప్రతినిధి :** ఖమ్మం మున్నేరు వరదలకు తీవ్రంగా నష్టపోయి కట్టు బట్టలతో మిగిలిన బాధితులకు మేమున్నామంటూ ఖమ్మం అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ ముందుకు వచ్చింది. గురువారం ఖమ్మంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతమైన పెద్దతండా, టెంపుల్ సిటీ దగ్గర వరద బాధితులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుజ్జ అనిల్, ప్రధాన కార్యదర్శి పోటు శ్రీధర్ తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాగా గురువారం ఖమ్మంలోని పెద్ద తండా సమీపంలో టెంపుల్ సిటీ కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... కష్టకాలంలో ప్రతి ఒక్కరు వరద బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎవరికివారు చేతనైనంత ఎదుటివారికి సాయం చేయాలని పిలుపునిచ్చారు. అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రాబోవు కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళతామని వారు అన్నారు. ప్రభుత్వ అండదండలు కూడా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ కు ఉండాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పోర్టు శ్రీధర్ జిల్లా ట్రెజరర్ అక్కినేని హరికృష్ణ మిర్యాల సంపత్ కుమార్ డివిఎస్ శర్మ ఏన్కూరు మండల ప్రెసిడెంట్ వీరబాబు నల్లమోతురావు రాజశేఖర్ కృష్ణ లక్ష్మయ్య సత్యనారాయణ మధు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** సెప్టెంబర్ 5వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఈరోజు త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించి గౌరవించుకోవడం. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందరిని త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ త్రివేణి పాఠశాల సి ఓ టీం మెంబెర్ చీకటి అప్పారావు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30వ తేదీన భద్రాచలం ఐటిడిఏ ఎదుట జరిగే రిలే దీక్షలను జయప్రదం చేయండి

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో దీర్ఘ కాలికంగా అప్రస్తుతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ గుండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30వ తేదీన భద్రాచలం ఐటిడిఏ వద్దగల ధర్నా చౌక్ లో రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఈ రిలే నిరాహార దీక్షలకు ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గోంగూర సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలం రామచంద్రపురం గ్రామంలో ఆ సంఘం సమావేశం ఇర్ప మల్లూరు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వాలు ఎన్ని మారిన ఈ ప్రాంత సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆ సమస్యలు అయ్యేందుకు పాలకులకు కనువిప్పు కలిగేలా ఈ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు.గిరి గ్లాని కమిషన్ సిఫార్సులు ఏజెన్సీలో అమలు చెయ్యాలని, కోనేరు రంగారావుగారి కమిటీ సిపార్సులు ఆములు చెయ్యాలని, భద్రాచలం డివిజన్లో ఆదిమతేగల భూములను వలస గిరినేతరులు కబ్జా చేయకుండా పటిష్టంగానిషేధించాలని, భద్రాచలం దేవస్థానం భూములను వలస గిరిజనే తరుల కబ్జా నుండిరక్షించాలని, భద్రాచలం డివిజన్లో స్థానిక ఆదిమ తెగల కోసం ఒక న్యాయ కళాశాలను మంజూరు చేయాలని, ఈ న్యాయ కళాశాలలో స్థానిక ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశం కల్పించాలని, తదితర ఎనిమిది డిమాండ్లు తో ఈ రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గురువారం మధిర పట్టణంలో 18 డివిజన్ రైల్వే మోరి వద్ద తుఫాను కారణంగా, వరద వల్ల పేరుకుపోయిన చెత్త, కాలవల్లో పూడికలను శుభ్రం చేసే పనిని మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, మొండితోక సుధాకర్, టీవీ రెడ్డి,ఈది అనిల్ కుమార్, రంగా శ్రీనివాసరావు, తలుపుల వెంకటేశ్వర్లు, మోదుగు బాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, గుండె మెడ బాలాజీ, గడ్డం ప్రశాంత్ మొదలగువారు దగ్గర ఉండి పనులను పర్యవేక్షించారు...

## పంట నష్టపరిహారం ఎకరానికి 30 వేల రూపాయలు ఇవ్వాలి..

### ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:**గురువారం గార్ల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జడ సత్యనారాయణ మాట్లాడుతూ నాలుగు రోజులుగా మండలంలో భారీ వర్షాల కారణంగా మిర్చి పెసర పత్తి వరి మొక్కజొన్న పంటలు నాశనం అయ్యాయని పొలాల్లో చెలకల్లో ఇసుక మేటలు వేశాయని నేటికీ పంట భూముల్లో నీళ్లు ఉన్నాయని ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారం రైతులు వేసిన పంటలకు 10 శాతం ఖర్చులకు కూడా సరిపోవని మండలంలో ప్రధానంగా పాకాల ఏటి పరివాహక ప్రాంతంలో ఉన్న పొలాలు మద్దివంచ లో 100ఎకరాలు ముల్కనూరులో 20 ఎకరాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని గార్ల చెరువు అలుగు నుండి గార్ల పాకాల ఏటి ఏట్లకు వచ్చే మార్గంలో నాలుగు రోజులుగా పొలాలు మునిగి పోయాయని మండల వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖలు ఇరిగేషన్ శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా చోద్యం చూస్తున్నారని తక్షణమే గ్రామాల్లో పర్యటించి పంట నష్టం అంచనా వేయాలని జడ సత్యనారాయణ కోరారు. రైతు భరోసా లేక రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద వడ్డీకి తెచ్చుకొని అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో పంట నష్టపరిహారం తో పాటు భరోసా డబ్బులు కూడా ఇవ్వడం వలన రైతులు ఈ ప్రమాదం నుండి తేరుకుంటారని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గౌనిమల్లేష్ గవిని భద్రయ్య ఇర్రి రవి, కూసిని బాబురావు ముళ్ళ రంగారావు మై బిల్లి శ్రీరాములు సక్రు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం ఆదుకుంటాం

- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**
- **చిలుకూరు లో వరదలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన తుమ్మల**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** రైతులకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా అన్నారు. గురువారం మధిర మండలం చిలుకూరు గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించి భారీ వర్షాల వరదలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కారణంగా పత్తి, వరి పొలాలు పూర్తిగా మునిగి తీవ్ర నష్టం వాటిల్లింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... చిలుకూరు పరిసర ప్రాంతాలలో సుమారు 800 ఎకరాలు వరదలకు పంట నష్టం వాటిల్లిందని ప్రతి రైతు పంట బీమా వచ్చేలా చూస్తామని రైతులు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తరణాధికారి విజయ్ చందర్, శ్రీని వాస్ రావు, తాసిల్దార్



రాంబాబు, మండల పరిషత్తు వెంకటేశ్వర్లు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ దుర్గా ప్రసాద్, జిల్లా రైతు బంధు కన్వీనర్ నల మల వెంకటేశ్వర రావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నిడమానూరు సంధ్య, మొండి తోక సుధాకర్, మల్లాది వాసు, శురం శెట్టి కిషోర్, దారా బల రాజు, కర్నాటి రామారావు, నిడమానురు వంశి, మాదాల రామా రావు, నెల్లూరి రవి, దుంప వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి లక్ష్మీ నగరంలో నిర్మిస్తున్న భవనాన్ని నిలుపుదల చేసి ఎల్‌టిఆర్ కేసు నమోదు చేయాలి

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** దుమ్ముగూడెం మండల కేంద్రంలక్ష్మీనగరంలో ఏజెన్సీ చట్టాలు 1/59, 1/70 లను అతిక్రమించి కంపెనీల తలపించే విధంగా నిర్మిస్తున్న భారీ కట్టడాన్ని నిలుపుదల చేసి నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై చట్టపు రంగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సోనీ మల్లు దొర డిమాండ్ చేశారు. ఈ మేరకు దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అశోక్ కుమార్ కి వెలుస్తున్న భారీ కన్స్ట్రక్షన్లు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నాగారం ములకపాడు పంచాయతీ పరిధిలో 1/59, 1/70 చట్టాల కు విరుద్ధంగా పెద్ద కంపెనీలను తలపిస్తు న్న అక్రమ భవన నిర్మాణాలను నిలుపుదల చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని



దుమ్ముగూడెం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయకపోతే రానున్న కాలంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా భారీ భవనాల తో నిండిపోయి భద్రాచలం పట్టణం వలే ఏజెన్సీ ప్రాంతం మైదాన ప్రాంతంగా మారే ప్రమాదంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాలను అధికమించి ఇంత భారీ నిర్మాణాలు చేపడుతున్నా వీటిని నిలుపుదల చేయవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉంది అన్నారు. ఈ భారీ నిర్మాణం చేపడుతున్న యజమానులు స్థానిక లక్ష్మీ నగరం గ్రామపం చాయతీ నుండి ఎటువంటి అనుమతులు కూడా పొందలేదని ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు తక్షణమే అట్టి నిర్మాణాలపై ఎల్ టి ఆర్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకపక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి అను మతులు లేని అక్రమ నిర్మాణాలను హైడ్రా జీవో తెచ్చి కూల్చివేస్తుంటే ఇక్కడ ఎటువ ంటి భయం లేకుండా దర్జాగా అక్రమ నిర్మా ణాలు చేపడుతున్నారని అన్నారు. హైదరా బాద్ తరహాలో ఏజెన్సీలు అక్రమ నిర్మాణాల ను కూల్చివేయడానికి ఇక్కడ కూడా హైడ్రా ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకు లు కారం గోపాలరావు గోవిందరావు బాలకృష్ణ నరసింహారావు పాల్గొన్నారు.

# రాంపురం చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని వామపక్షాలు ధర్నా

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల ంలోని రాంపురం పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేయాలని వామపక్ష పార్టీల నాయకులు కట్టె బోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ లు డిమాండ్ చేశారు. స్థానిక పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చెక్ డ్యాం వరదనీటి లో గురువారం సిపిఐ,సిపిఎం, న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా దశాబ్దాల కాలం నుండి ఈ ప్రాంత ప్రజలు నెలల తరబడి రహదారి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం మాత్రం చేపట్టడం లో పాలకులు హామీలకు పరిమితమై నిధులు మంజూరు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు.ఇదిగో నిధులు, అదిగో నిధులు మంజూరు అంటూ ప్రజలను ఇంక ఎన్నాళ్ళు ప్రజలను మభ్య పెడతారని ప్రశ్నించారు. ఎంతో మంది ప్రాణాలు పోతున్న,ఎన్నిసార్లు ఆందోళన లు చేసిన పాలకులు పట్టించుకోవడం లేదని మండి పడ్డారు.విద్యార్థులు, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు రైల్వే బ్రిడ్జి మీద నుండి ప్రాణాలు అరచేతిలో పట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలనలో అనుభవం ఉన్న స్థానిక ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూ రు చేయించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జి.సక్రు, జె.వెంకన్న, ఎ.వీరాస్వామి, ఐ.రవి,జి.వీరభద్రం, పి.నరసింహారావు, రాంబాబు, సర్వయ్య,బిక్షం ఉన్నారు..